


RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి సంపుటి 02 సంచిక 259 13 ఫిబ్రవరి 2025 వెల -1 పేజీలు -8

# దక్షిణ భారతదేశ ఆలయాల యాత్రకు

## శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**మొదటిగా కేరళలోని చొట్టనిక్కరలో ఉన్న శ్రీ అగస్త్య మహర్షి ఆలయం సందర్శన**

**అగస్త్య ఆశ్రమంలో ఆయుర్వేద చికిత్స గురించి అడిగి తెలుసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్**

కేరళ

దక్షిణ భారతదేశ ఆలయాల పర్యటనకు శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు బుధవారం ఉదయం కేరళ రాష్ట్రంలోని కొచ్చి విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా చొట్టనిక్కరలోని శ్రీ అగస్త్య మహర్షి ఆలయానికి చేరుకున్నారు. శ్రీ పవన్

2





## తిరుమలలో వైభవంగా శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం



తిరుమల

శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం బుధవారం తెల్లవారుజామున తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద వైభవంగా జరిగింది. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి పీఆర్ ఆనందతీర్థాచార్య ముందుగా మెట్లపూజ నిర్వహించి మెట్లోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భానుప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి అనుగ్రహంతో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో శ్రీవారి మెట్లోత్సవం నిర్విఘ్నంగా జరుగుతుందని తెలియజేశారు. మానవులు జ్ఞాన పూర్వకంగా, శ్రద్ధతో, యోగ్యతానుసారంగా పని చేయాలని, శ్రేయో మార్గమైన ఇలాంటి అంశాలను అలవరుచుకుంటే జీవనం సుఖమయం అవుతుందని వివరించారు.

## తహసీల్దార్ రమణయ్య భార్య అనూషకు కారుణ్య నియామకం

**గత ఏడాది ఫిబ్రవరి 2 వ తేదీ హత్యకు గురైన రమణయ్య భార్య అనూష డిప్యూటీ తహసీల్దార్ గా నియామకం**

**ప్రత్యేక చర్యలు తీసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు**

**మంత్రి అచ్చెన్నాయుడుకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన అనూష**

విజయవాడ



2

## ఆరోగ్య, ఆనంద సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : సీఎం చంద్రబాబు

**గుంటూరులో కిమ్స్ శిఖర హాస్పిటల్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**- కార్యక్రమానికి హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, తదితరులు**




గుంటూరు

ఆరోగ్యం, ఆనంద సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఆ దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. గుంటూరు నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన కిమ్స్ శిఖర ఆసుపత్రిని

2

## రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఫార్చ్యూన్ 500 కంపెనీ సిఫీ కు లోకేష్ ఆహ్వానం.

**మంత్రి లోకేష్ ను కలిసిన సిఫీ ఛైర్మెన్ అండ్ మ్యానేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న.**

**ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేసిన సిఫీ ఛైర్మెన్ రాజు వేగేశ్న.**

అమరావతి, 12-2-25 : రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిఫీ టెక్నాలజీస్ ఛైర్మెన్ అండ్ మ్యానేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆహ్వానించారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ ను సిఫీ టెక్నాలజీస్

2



## చిరంజీవి ఆ మాటలు ఏ ఉద్దేశంతో అన్నారో!: యాంకర్ శ్యామల



**చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల స్పందన**

2

హైదరాబాద్

## జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ

**చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా వైసీపీ పాలన సాగిందన్న జగన్**

**ప్రజలను మోసం చేసిన చంద్రబాబు చీటర్ కాదా? అని ప్రశ్న**

అమరావతి

వైసీపీ అధినేత జగన్ వివిధ జిల్లాల నేతలతో సమావేశమవుతున్న సంగతి తెలిసిందే. ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా

2



## పలు జిల్లాల్లో బర్డ్ ఫ్లూ ప్రమాద ఘంటికలు... సీఎం చంద్రబాబు సమీక్ష

**ఏపీలోని పలు జిల్లాల్లో మృత్యువాత పడుతున్న కోళ్లు**

**బర్డ్ ఫ్లూపై ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్న చంద్రబాబు**

**ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం**

అమరావతి

పలు జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కారణంగా వేలాది కోళ్లు మృత్యువాత పడుతుండడం, జనాలు చికెన్ తినాలంటేనే హడలిపోయే పరిస్థితులు ఏర్పడడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. బర్డ్ ఫ్లూపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

బర్డ్ ఫ్లూపై తప్పుడు ప్రచారం చేయొద్దని హెచ్చరించారు. 40

2



# ప్రసూతి, శిశు మరణాలు సంభవిస్తే కఠిన చర్యలు

## - కేసులను ఇతర ఆసుపత్రి లకు రిఫర్ చేయవద్దు-జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఇక నుంచీ జిల్లాలో ఒక్క ప్రసూతి, శిశు మరణాలు సంభవించినా, ప్రసూతి కేసులను ఇతర ఆసుపత్రి లకు రిఫర్ చేసినా సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ హెచ్చరించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి ప్రసూతి, ప్రసూతి మరియు శిశు మరణాల కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. జూలై నుండి డిసెంబర్ వరకు జిల్లాలో ప్రసూతి తల్లుల మారణాలు, నవజాత శిశు మరణాలు సంభవించగా, వాటిపై కలెక్టర్ సమీక్షించారు. ఆయా మరణాలకు కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ, ఇకనుంచి జిల్లాలో ఒక్క ప్రసూతి, శిశు మరణం కూడా సంభవించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. సిబ్బంది నిర్లక్ష్యాన్ని విడనాడాలని, మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. మరణాల తరువాత సమీక్షించడం కంటే, వాటిని సంభవించకుండా అరికట్టడమే మనకు అత్యంత ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. ప్రయివేటు ఆసుపత్రి వాళ్ళు చికిత్స చేయగల సమర్థ్యం ఉంటేనే చికిత్స చెయ్యలన్నారు లేని యెడల వెంటనే చికిత్స లభించే ఆసుపత్రి లకు తరలించాలన్నారు. వైద్యారోగ్య సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా, ఏమరుపాటుగా ఉన్నా ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చంచారు. ఇంత యంత్రాంగం ఉండికూడా మరణాలు





ఎందుకు సంభవిస్తున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, అంగన్వాడీలు ఉండికూడా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. జరుగుతున్న మరణాల్లో 90శాతం వరకు అరికట్టదగినవేనని ఆమె స్పష్టం చేశారు. ఇకనుంచీ ఎక్కడైనా ప్రసూతి, శిశు మరణం సంభవిస్తే, సంబంధిత అధికారులు, సిబ్బందిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోనని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో డి.ఎం.అండ్. హెచ్.ఒ.డాక్టర్ పి రవి కుమార్, డి.సి.హెచ్.ఎస్ డా.ఎస్. శ్రీనివాస రావు, డి.ఐ.ఓ డా, చంద్ర శేఖర్, డి.పి .హెచ్.ఎన్.ఓ.నాగమణి, ఎన్ టి ఆర్ ఆసుపత్రి డాక్టర్లు, సి .హెచ్.సి, పి.హెచ్.సి., మెడికల్ ఆఫీసర్లు, ఎ.ఎన్ .ఎమ్.లు, ఆశ వర్కర్లు, ఎమ్.ఎల్.హెచ్.పి.లు, కమిటీ సభ్యులు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాధవ స్వామి తీర్థం

పరవాడ - ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)





మాఘ పౌర్ణమి సందర్భంగా ముత్యాలమ్మ పాలెం సముద్ర తీరం కు అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. మాఘ పౌర్ణమి సందర్భంగా భక్తులు ముందు రోజు రాత్రి జాగారాలు చేసి మరసిటి రోజు ఉదయాన్నే సముద్ర తీరంలో పుణ్య స్నానాలు ఆచరించి సమీపంలో గల మాధవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు . ముత్యాలమ్మ పాలెం సముద్ర తీరానికి భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ సంస్థ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఈ జాతర ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ విష్ణు స్వరూప్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పురాతన ఆలయాల అభివృద్ధికి వికాస తరంగిణి మహిళల సహకారం...



మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ప్రముఖ ప్రసిద్ధి చెందిన పురాతన దేవాలయాల అభివృద్ధికి వికాస తరంగణి మహిళలు సహకారం అందిస్తున్నారు. ఈ మేరకు మాడుగుల వేణుగోపాలస్వామి ఆలయాభివృద్ధికి వేణుగోపాలస్వామి భక్త బృందం (వికాస తరంగిణి) మహిళలు ముందుకువచ్చారు. మహిళలందరూ సంయుక్తంగా ఆలయంలో రూ.17 లక్షల రూపాయలతో ఆలయం చుట్టూ గ్రిల్స్, ఫ్లోరింగ్, డోర్స్, స్లాబ్, షెడ్ మొదలుకొని పలు అభివృద్ధి పనులు చేపట్టారు. గతంలో ఈ ఆలయ అభివృద్ధికి కోపరేటివ్ మాజీ అధ్యక్షులు శ్రీనాథు మధు, పెరుమాళ్ళ వెంకటరావు ఇరువురు ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. ఇదే ఆలయంలో గుడి మీద ఉన్న శిఖరం శిధిలావస్థకు చేరుకోవడంతో మాడుగుల మహారాణి మయాంక్ కుమారిదేవ్ రూ.5 లక్షలు రూపాయలు సమకూర్చగా, శిఖరం నూతనంగా తీర్చిదిద్దారు. గత నెలలో భక్తుల, గ్రామస్తుల విరాళాలతో ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కళావేదిక నిర్మాణం అలాగే అర్చకుల ఉండేందుకు నివాస గృహం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని 9494738441 (మురళీకృష్ణ) ఈ నెంబరుకు సంప్రదించాలని ఆలయ నిర్వహకులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు

అమలాపురం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ గారిని అఖండ మెజార్టీతో గెలిపించాలని అమలాపురం పట్టణం 13,14,15 వ వార్డులలో శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు గారు పట్టభద్రులను కోరడం జరిగింది. ఆయనకు మద్దతుగా నిర్వహించిన ఈ ప్రచారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కర్రోతు బంగార్రాజు గారు, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పెచ్చేటి బాబు గారు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు గారు, పట్టణ టిడిపి అధ్యక్షులు నేతాజీ గారు, తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచ్చేటి విజయలక్ష్మి గారు, గెల్లా మీనాకుమారి గారు, కర్రి రామస్వామి గారు, టి ఎం ర్తి యూ సి అధ్యక్షులు వలవల శివరావు గారు, బషీర్ గారు,మల్లిబాబు గారు, కుంచె రమేష్ గారు మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం నిర్వహించాను.




# సేంద్రియ ఆహార ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు...

మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




ప్రకృతి వ్యవసాయం విధానంలో సేంద్రియ ఎరువులతో పండించిన ఆహార ఉత్పత్తులను అమ్మకాలు చేపడుతున్నామని సేంద్రియ వ్యవసాయ మండలం ఇంచార్జ్ గండి శ్రీను అన్నారు. ప్రతి బుధవారం మాడుగుల శ్రీదేవి అమ్మవారి ఆలయం ఎదురుగా గ్రామస్తులు సహకారంతో ప్రకృతి వ్యవసాయం విధానంలో పండించిన ఆకుకూరలు,కూరగాయలను, దుంప జాతి,పండ్ల జాతి ఉత్పత్తులను,చిరుధాన్యాలను అన్ని రకాల పంటను విత్తనాలను కషాయాలు, అమృతాలు అమ్మకాలు చేపట్టారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో పండించిన పంటల వలన ప్రజలకు మరింత ఆరోగ్యం చేకూరుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పండించిన ఉత్పత్తుల అమ్మకాలను స్టాల్స్ ఏర్పాటు చేసి అమ్మకం చేయడంతో పాటు వాటి వల్ల కలిగే ప్రయోజనాలు లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.బి దేవి, నాగేశ్వరావు,సుజాత,సన్యాసిరావు, చిరంజీవి నాయుడు ఐసిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను మర్చిపోయారు:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్

మునగపాక ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాకలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం మద్యం పెంచిన ధరలు పై మీడియా సమావేశం ఈ సమావేశంలో బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఏదైతే మద్యం ధరలు పెంచమని చెప్పారో దానికి విరుద్ధంగా మద్యం ధరలను పెంచడం జరిగిందన్నారు. 250%ఎశ్రీ% బాటిల్ పై 20 రూపాయలు పెంచడం జరిగింది. గత ప్రభుత్వంలో వాలంటీర్ ద్వారా పింఛన్లను గడపగడపకు వెళ్లి అందచేసేవారు కానీ ఈ కూటమి ప్రభుత్వంహావీధి వీధికి మద్యం దుకాణాలు విచ్చలవిడిగా చలామణి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా మద్యం దుకాణాలు దగ్గర కాకుండా వీధి వీధికి మద్యం దుకాణాల దగ్గర క్వార్టర్ బాటిల్ పై అదనంగా 50 రూపాయలకు అదనంగా వేసుకొని అమ్మకం చేస్తున్నారన్నారు. మద్యం దుకాణాలపై ఎక్సేంజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎటువంటి చర్యలు తీసుకోకుండా ప్రవర్తిస్తున్నారో అలాగే ఎన్నికల్లో చెప్పినా సూపర్ సిక్స్ హామీలు తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం అని బొడ్డేడ ప్రసాద్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సీపీ నాయకులు నరాలశెట్టి సూర్యనారాయణ ఆధారి రాంబాబు తదిరతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 22,493 మంది

విశాఖ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

పోలింగ్ కోసం 123 కేంద్రాలు ఎంపిక చేశారు. వచ్చే నెల మూడో తేదీన ఓట్ల లెక్కింపు జరగనున్నది.

జిల్లాల వారీ పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలు...

| జిల్లా | పోలింగ్ కేంద్రాలు | పురుషులు | మహిళలు | మొత్తం |
|---|---|---|---|---|
| శ్రీకాకుళం జిల్లా | 31 | 3,416 | 1,619 | 5,035 |
| పార్వతీపురం మన్యం | 15 | 1,574 | 759 | 2,333 |
| విజయనగరం జిల్లా | 29 | 3,270 | 1,953 | 5,223 |
| అల్లూరి సీతారామరాజు | 11 | 920 | 568 | 1,488 |
| విశాఖపట్నం | 13 | 2,539 | 2,999 | 5,529 |
| అనకాపల్లి జిల్లా | 24 | 1,789 | 1,096 | 2,885 |
| మొత్తం | 123 | 13,508 | 8,985 | 22,493 |

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి మొత్తం 22,493 మంది ఓటర్లుగా నమోదయ్యారు. వీరిలో పురుషులు 13,508, మహిళలు 8,985 మంది ఉన్నారు. అత్యధికంగా విశాఖపట్నం జిల్లాలో 5,529 మంది ఓటర్లు ఉండగా, అతి తక్కువగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 568 మంది ఉన్నారు.

# నాణ్యతే ప్రామాణికంగా పిజిఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి.

## అర్జీల పరిష్కారంలో వేగం.. నాణ్యత రెండు ముఖ్యం..

## విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..

## ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి... అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి..

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)






నాణ్యతే ప్రామాణికంగా పిజిఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మదనపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు మండలంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో భాగంగా... భూ సమస్యలపై ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారం ప్రగతిపై తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏలతో సమీక్షించారు. ఇందులో భాగంగా.. రెవెన్యూ శాఖకు సంబంధించి భూమి సమస్యలపై సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, పెండింగ్లో ఉన్నవి ఎన్ని అని తాసిల్దార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పిజిఆర్ఎస్ లో 11వేల దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఇప్పటివరకు 5వేల దరఖాస్తులను పరిష్కరించారు. మిగిలిన దరఖాస్తులను అత్యంత నాణ్యతతో వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా... ముఖ్యమంత్రి వర్యులు ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల స్పందన కూడా తెలుసుకుంటున్నారు. అర్జీదారునికి నేరుగా ఫోన్ చేసి వీఆర్వోలు రెవిన్యూ సిబ్బంది మీ దగ్గరికి వస్తున్నారా, వస్తే క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నారా, ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తున్నారా అని ప్రశ్నలు వేస్తున్నారు. దరఖాస్తుల పరిష్కారంలో బాగా వెనకబడిన మండలాలలో మదనపల్లి కూడా ఒకటి. డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భాగంగా.. మదనపల్లి మండలంలో సర్వే తో కలిపి మొత్తంగా 1361 దరఖాస్తులు వచ్చాయి. అయితే గత 60 రోజుల్లో కేవలం 285 దరఖాస్తులు 20శాతం మాత్రమే రెవిన్యూ సిబ్బంది పరిష్కరించారు. దరఖాస్తుల పరిష్కారంలో కొత్తపల్లి వీఆర్వో 80 శాతం, వేంపల్లి, పోతపోలు మంచి ప్రగతి సాధించారు. కోళ్ల బైలు, పొన్నుటి పాలెం, వెంకప్ప కోట, కోటవారిపల్లి, బికేపల్లి, మాలెపాడు వీఆర్వోలు వెనుకబడి ఉన్నారు. దాదాపు రెండు నెలల సమయం ఉన్నా కూడా అతి తక్కువ ప్రగతి సాధించారు. ఎవరైతే ప్రగతి లక్ష సాధనలో వెనుకబడిన వారిని మండలంలో ఇతర ప్రదేశాలకు పంపాలని తాహసిల్దార్ కు సూచించారు. అక్కడ కూడా వారు విధులలో నిర్లక్ష్యం చూపితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే బాగా పనిచేసిన వారిని లక్ష్యంలో వెనుకబడిన ప్రాంతాలకు పంపి అక్కడ కూడా ప్రగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ ధనంజయులుకు సూచించారు. దరఖాస్తులు పరిష్కారాన్ని నామమాత్రంగా చేయకుండా.. క్షేత్రస్థాయిలో విచారణ చేసి.. అత్యంత నాణ్యతతో వేగంగా పరిష్కరించడమే ధ్యేయం కావాలన్నారు. అదే సమయంలో అర్జీల పరిష్కార శాతం కూడా పెరగాల్సి ఉందన్నారు. వచ్చిన మొత్తం అర్జీలను నాణ్యతగా పరిష్కరించడమే అధికారుల లక్ష్యం కావాలి. ఇంకను పెండింగ్ ఉన్న వాటిని అంశం వారీగా ఎస్ఎల్ఏ పరిధి లోగా పరిష్కరించాలని సూచించారు. వచ్చిన అర్జీలలో మ్యూటేషన్స్, అసైన్మెంట్, ఆర్ఓఆర్, భూసేకరణ, దారి సమస్యలు, ఫౌతి కేసులు, అన్నదమ్ముల భాగపరిష్కారాలు, డిస్ప్యూట్స్, సివిల్ కేసులు తదితరాలను సమీక్షించి... తీసుకోవల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. అత్యంత వివాదాస్పద సమస్యలను పరిష్కరించలేకపోయినా... మిగిలిన వాటిని అన్నింటిని తప్పనిసరిగా పరిష్కరించాలి. అర్జీలు తప్పనిసరిగా నాణ్యతగా పరిష్కరించడమే ప్రామాణికం. తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్ళాలి. అర్జీదారుతో తప్పనిసరిగా మాట్లాడాలి. అప్పుడే నాణ్యమైన పరిష్కారం లభిస్తుందని సూచించారు. మండలంలో ప్రభుత్వ భూములను ఎక్కడైనా ఆక్రమణ జరిగినట్లు గుర్తిస్తే వెంటనే తొలగించి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ప్రభుత్వ భూములకు వాటికి రక్షణ కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, తాహసిల్దార్ ధనుంజయులు, ఆర్ఐ, మండల సర్వేయర్, వీఆర్వోలు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ వినియోగాన్ని తగ్గించాలి- కమిషనర్ రవి వర్మ

అమలాపురం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



బర్డ్ ఫ్లూ వ్యాది" పై జరిగిన అధికారుల సమావేశములో డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశముల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి సూచనలను అనుసరించి కమిషనర్ పి. రవి వర్మ ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బందితో బుధవారం ముమ్మిడివరం నగర పంచాయతీ లో గల చికెన్ షాపులు, రెస్టారెంట్స్, హెూటేల్స్ నందు ఆకస్మిక తనికీ నిర్వహించి, ఫ్రిజ్ లలో నిల్వ ఉన్న మాంసం,అనారోగ్యము గా ఉన్న కోళ్లను గుర్తించి సుమారు 150 కే.జీ.ల మాంసాన్ని సీజ్ చేసి డంపింగ్ యార్డు నందు పూడ్చడం జరిగింది.బర్డ్ ఫ్లూ వ్యాది ఎక్కువగా వున్నందున రెండు వారాల పాటు అమ్మడం, కొనడం చేయరాదని,అలా చేసిన యెడల షాప్ సీజ్ చేయడమే కాకుండా రూ.25 వేల నుండి రూ.50 వేల వరకూ జరిమానా విధించబడునని హెచ్చరించదమైనది. బర్డ్ ఫ్లూ వ్యాది తగ్గే వరకూ ప్రజలు చికెన్ వినియోగాన్ని తగ్గించాలని దీనికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.నగర పంచాయతి లో గల 28 అంగన్వాడీ సెంటర్లు నందు కోడి గుడ్డు లను పిల్లలకు వినియోగించరాదని ఆదేశించుట జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఇ పి. వి. సుధాకర్,హెల్త్ అసిస్టెంట్ జె. ఎస్.ఎన్.రాజు,శానిటరీ, వార్డ్ ప్లానింగ్ సెక్రెటరీ లు, నగర పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

# తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధించాలి..

- రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

జగ్గయ్యపేట, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

పంటల సాగు వ్యయాన్ని తగ్గించి, అధిక దిగుబడులతో పాటు మెరుగైన ఆదాయాలు పొందాలనే లక్ష్యంతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. జగ్గయ్యపేట మండలంలో పర్యటించి, క్షేత్రస్థాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఇందులో భాగంగా అనుమంచిపల్లి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని.. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు, ఉపయోగిస్తున్న ఎరువులు, వాటి లభ్యత తదితర వివరాలను రైతులను అడిగారు. రోజువారీ వ్యవసాయ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు అవసరాలేంటో తెలుసుకున్నారు. వ్యవసాయ యంత్ర పరికరాల అవసరాన్ని, కోతుల బెడద గురించి రైతులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులు తాము సాగుచేస్తున్న పంటలకు సంబంధించి ఎప్పటికప్పుడు ఎదురయ్యే సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించేలా రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అగ్రీ కనెక్ట్ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులను పొలానికి తీసుకెళ్లి ఇప్పటినుంచే పంటలు, నేలలు, భూసారం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.

పూర్తిస్థాయిలో పనిచేసేలా ఎస్డబ్ల్యూపీ కేంద్రాలు:



కలెక్టర్ లక్ష్మీశ జగ్గయ్యపేట మండలంలోని పోచంపల్లి గ్రామంలోని ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపీసీ) పరిశీలించారు. సేంద్రియ ఎరువు తయారీ ప్రక్రియను పరిశీలించారు. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కార్యకలాపాలు కొనసాగించాలని ఆదేశించారు. జిల్లాలో 286 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న 264 ఎస్డబ్ల్యూపీసీలను పూర్తిస్థాయిలో పనిచేసేలా చూస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కేంద్రాలు లేని 22 గ్రామ పంచాయతీల్లో వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఏవైనా మరమ్మతులు అవసరమైతే వెంటనే పూర్తిచేసి, నిర్వహణలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లోనూ వర్మీ సీడింగ్ జరిగేలా అధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.

కలెక్టర్ లక్ష్మీశ పోచంపల్లి గ్రామంలో డీఎంఎఫ్ నిధులతో చేపట్టిన 2.5 కి.మీ. బీటీ రోడ్డును పరిశీలించారు. రోడ్లకు సంబంధించిన కొలతలు, రికార్డులను పరిశీలించారు.

పర్యటనలో కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, పంచాయతీరాజ్ ఎస్ఈ జెడ్ రమేష్, వ్యవసాయ శాఖ ఏడీ భవాణి, మండల వ్యవసాయ అధికారి వి.వరలక్ష్మి తదితరులున్నారు.


# మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త.

## నిసార్ అహ్మద్ ను కలిసిన టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్..

## ఎస్ ఏ కరిముల్లా, మున్సిపల్ కౌన్సిలర్ షబానా..

## నిసార్ అహ్మద్ కు ధన్యవాదాలు తెలిపిన కరీముల్లా..

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



ఇటీవలే బిఎస్ఎన్ఎల్ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ గా నియమితులైన మాజీ అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ. కరీముల్లా ఆయన సతీమణి 14వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ షబానా బుధవారం మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ ని కలిసి తన నియామకం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ ను కరీముల్లా దంపతులు పూల బొకే అందజేసి శాలువతో సన్మానించారు. తనను జిల్లా టెలికం మెంబర్ గా నియమించేలా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి నిసార్ అహ్మద్ సూచించారని, అందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపినట్లు కరీముల్లా పేర్కొన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి ని బలోపేతం చేస్తూ బిఎస్ఎన్ఎల్ సేవలను విస్తృతం చేస్తానని తెలిపారు.

# మదనపల్లి నియోజకవర్గ పాలన వ్యవహారాలలో..

## తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు చినబాబు కలుగచేసుకోరాదు

## రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశం...

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మదనపల్లి నియోజకవర్గంలో గత నెల రోజులుగా ఎమ్మెల్యే షాజహాన్ భాష, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబుల మధ్య విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టిడిపీ రాష్ట్ర పార్టీ ఆదేశాలతో బుధవారం విజయవాడ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిలతో మదనపల్లికి చెందిన ఎమ్మెల్యే షాజహాన్ భాష, శ్రీరామ్ చిన్నబాబులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సూచనలతో ఇరువురు మదనపల్లి నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్టకు పనిచేయాలని,నియోజకవర్గ పాలన వ్యవహారాలలో శ్రీరామ్ చినబాబు కలుగ చేసుకోరాదని పార్టీ అధ్యక్షులు ఆదేశించారు. ఇతర రోజు వారి పరిపాలన కార్యక్రమాల్లో ఎలాంటి జోక్యం చేసుకోరాదని చినబాబుకు సూచించినట్లు తెలిసింది.తెలుగు యువత కార్యక్రమాల్లో ఎమ్మెల్యే షాజహాన్ భాష జోక్యం ఉండకుండా చూసుకోవాలని కూడా ఆదేశించినట్లు సమాచారం. పరస్పర సహకారంతో పార్టీ ప్రతిష్టకు పనిచేస్తూ ముందుకెళ్లాలని సూచించినట్లు జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు, మదనపల్లి పరిశీలకులు శివరాం ప్రతాప్ మీడియాకు తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్ దీపక్ రెడ్డి, మదనపల్లి సీనియర్ టిడిపి నాయకులు పచ్చిపాల రామకృష్ణ పాల్గొన్నారు.

# జియో టెక్స్టైల్స్ ను జిల్లాలోని డిమాండ్కు అనుగుణంగా ఉత్పత్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

అమలాపురం /ఆలమూరు( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



రహదారులు కాలువ గట్ల నిర్మాణంలో ఉపయోగించే జియో టెక్స్టైల్స్ ను జిల్లాలోని డిమాండ్కు అనుగుణంగా ఉత్పత్తి చేయాలని కడియపులంక కాయిర్ క్లస్టర్ యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. బుధవారం కలెక్టర్ ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని కడియపులంక కాయిర్ క్లస్టర్ను పరిశ్రమల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. 2017 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా గౌతమి కాయిర్ అసోసియేషన్ వారు కొబ్బరి ఉత్పత్తులను తయారు చేసుకునే కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుచేయడానికి 4 కోట్ల 11 లక్షల రూపాయలు మంజూరు చేసిందని పరిశ్రమల అధికారులు కలెక్టర్కు వివరించారు. కామన్ ఫెసిలిటీ సెంటర్లో ఏర్పాటుచేసిన కొబ్బరి నుంచి పీచు, తాళ్లు , కాయుర్పెట్లు, జియో టెక్స్టైల్స్ తయారు చేసే యంత్రాలను కలెక్టర్ పరిశీలించి అధికారులను, యాజమాన్యాలని అడిగి తయారుచేసే పద్ధతులను గురించి తెలుసుకున్నారు. జియో టెక్స్టైల్స్ ను ఎలా తయారు చేస్తారు..? జియో టెక్స్టైల్స్ ను రోడ్లు కాలువ గట్ల నిర్మాణంలో ఉపయోగించడం వలన ఏ మేరకు ప్రయోజనం చేకూరుతుంది.. అనే అంశాల గురించి ఆరా తీశారు. జిల్లాలో రహదారులు కాలువ గట్ల నిర్మాణంలో జియో టెక్స్టైల్స్ ను ఉపయోగించడానికి డిమాండ్కు అనుగుణంగా జియో టెక్స్టైల్స్ ను ఉత్పత్తి చేసే విధంగా సంబంధిత యాజమాన్యాలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రసాద్, గౌతమి కాయుర్ క్లస్టర్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఏడి ఇండస్ట్రీస్ శివరామకృష్ణ, కాయర్ బోర్డ్ ట్రైనర్ రమేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డీసీఏవో గోవిందరావు సస్పెన్షన్

**జిల్లా కార్యాలయంలో ఫర్నీచర్ కోసం విరాళాల వసూలు**

**ఒక్కో సొసైటీ నుంచి రూ.5-10 వేలు సేకరణ**

**డిజిటల్ ప్లాట్ ఫామ్ ద్వారా డబ్బులు పంపిన సిబ్బంది**

**సహకార కమిషనర్‌కు ఫిర్యాదు**

**జాయింట్ రిజిస్ట్రార్‌తో విచారణ**

**విరాళాల సేకరణ వాస్తవమని తేలడంతో**

**సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు**




విశాఖపట్నం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అనకాపల్లి జిల్లా సహకార ఆడిట్ అధికారి (డీసీఏవో) జి.గోవిందరావును సస్పెండ్ చేస్తూ సహకార శాఖ కమిషనర్/ రిజిస్ట్రార్ ఎ.బాబు ఉత్తర్వులు జారీచేశారు. అనకాపల్లిలో డీసీఏవో కార్యాలయానికి అవసరమైన ఫర్నీచర్ కొనుగోలుకు విరాళాలు సేకరించినట్టు వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ మేరకు చర్యలు తీసుకున్నారు.

అనకాపల్లిలోని జిల్లా సహకార ఆడిట్ అధికారి కార్యాలయానికి అవసరమైన ఫర్నీచర్‌ను సమకూర్చుకునేందుకు డీసీఏవో గోవిందరావు, జిల్లాలో 74 ప్రా?థమిక సహకార సంఘాల నుంచి విరాళాలు అడిగారు. ఈ విషయాన్ని ఫోన్‌లో మేసేజ్ చేశారు. సంఘం స్థోమతనుబట్టి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు సొమ్ములు సేకరించారు. కొంతమంది ఆడిట్ సిబ్బంది విరాళాల సొమ్మును డీసీఏవోకు, కార్యాలయంలో సిబ్బందికి ఫోన్‌పే చేశారు. ఈ వివరాలను కొందరు ఆడిటర్లు/సహకార సిబ్బంది, జానకిరాంపురం అభ్యుదయ సంఘం, ఇతర ఉద్యోగులు సహకార శాఖ ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వీటిపై స్పందించిన కమిషనర్ విచారణకు ఆదేశించారు. జాయింట్ రిజిస్ట్రార్ ఎన్.రాధికా మాధవి అనకాపల్లి వచ్చి విచారణ చేపట్టారు. అనంతరం కమిషనర్/రిజిస్ట్రార్‌కు నివేదిక ఇచ్చారు. డీసీఏవో కార్యాలయంలో ఫర్నీచర్ కొనుగోలుకు విరాళాలు సేకరించినట్టు నిర్ధారణ కావడంతో డీసీఏవో గోవిందరావును సస్పెండ్ చేశారు. ఈ బాధ్యతలను తాత్కాలికంగా అనకాపల్లి డీసీవో ప్రేమ స్వరూపరాణికి అప్పగించారు. ఇదిలావుండగా సహకార సంఘాల నుంచి విరాళాలు సేకరించి డీసీఏవోకు పంపిన ఆడిటర్లు/ఇతర సిబ్బందిపై మాత్రం చర్యలు లేకపోవడం గమనార్హం. ఆ దిశగా ఎందుకు విచారణ చేయలేదు? ఆమెపై ఒత్తిళ్లు వచ్చాయా? అన్నది ఉన్నతాధికారులు విచారణ చేయాల్సి ఉంది.

# శాంతి భద్రతలతో ముగిసిన తీర్థాలు.

## ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో.

యు కొత్తపల్లి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



హిందూ ముస్లిం కలుపుకుని జరుపుకునే పండుగ బషీర్ బేబీ ఉత్సవాలు వేలాదిమంది భక్తులు విచ్చేసి సుమారు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా ఈ తీర్థం జరుగుతుంది. అన్ని వేలమంది భక్తులు వచ్చిన ఎటువంటి గొడవలు జరగకుండా అన్ని జాగ్రత్తలతో ముందుండి చూసుకొని శాంతి భద్రతల మధ్య బషీర్ బేబీ ఉత్సవాలు ముగిశాయి. ఎప్పటికప్పుడు సిఐ శ్రీనివాసరావు గారు కూడా అందుబాటులో ఉండి ఆయన ఉత్సవాల వద్ద కూడా ఉండి ఇటువంటి గొడవలు జరగకుండా ముందు చర్యలు చేపట్టారు. అదేవిధంగా ఉప్పాడలో జరిగిన తీర్థంనిక్కి వేలాది మంది భక్తులు విచ్చేసి సముద్రపు స్నానాలు చేస్తారు. ఇటువంటి ఇబ్బందులు లేకుండా గొడవలు జరగకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయనతో పాటు ఆయన తోటి సిబ్బంది కూడా ఈ ఉత్సవాల్లో పాల్గొని బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో అక్కడ ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ ..


**ఉద్యోగాలకు 9 మంది విద్యార్థులు ఎంపిక..**

**ఏడాదికి రూ 3 లక్షల నుండి ఐదు లక్షల వరకు వేతనాలు..**

**ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణ రెడ్డి వెల్లడి.**

**అభినందించిన కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి...**

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)





అంగల్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు మంగళవారం బెంగుళూరుకు చెందిన గ్రోషార్ప్ తో క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రమణా రెడ్డి తెలిపారు.మొదటి హెచ్ఆర్ మహేష్, మేనేజర్ హరిచరణ్ కళాశాల కు విచ్చేసి విద్యార్థులకు కంపెనీ గురించి వివరించి వారు ఎంపిక అయిన తరువాత చేయాల్సిన పని గురించి వివరించారు.తరువాత విద్యరులకు అప్టిట్యూడ్ రౌండ్ నిర్వహించి 34 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని, గ్రూప్ డిస్కషన్ నిర్వహించి 26 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని, చివరి గా టెక్నికల్ రౌండ్ నిర్వహించి 9 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు.ఎంపిక అయిన విద్యార్థులు డేటా సైంటిస్ట్ , రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఎనాలిస్ట్ మరియు సపోర్ట్ ఇంజనీర్ గా పని చేయాల్సి ఉంటుందని వారికి సంవత్సరానికి రూ 3 లక్షల నుంచి ఐదు లక్షల వరకు జీతం ఉంటుందని ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ తెలిపారు.

ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమం లో గ్రోషార్ప్ మేనేజర్ హరిచరణ్, హెచ్ఆర్ మహేష్ ,కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు

# చెన్నైలోని ప్రముఖ కంపెనీలతో మిట్స్ కళాశాల ఒప్పందం

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)




మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ , మదనపల్లె నందు ఏం.బి.ఏ విభాగము వారు చెన్నై లోని ఇన్స్పయిర్ సాఫ్టేక్ సొల్యూషన్స్, ధార హెచ్ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కన్సల్టింగ్ కంపెనీ వారితో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు . ఆ సంస్థల ఫౌండర్ అండ్ సి.ఈ.ఓ డాక్టర్ కార్తికేయ భాను, మేనేజింగ్ డైరెక్టర్, సి.ఏ ఆనంద, విభాగాధిపతి డాక్టర్ గీత దేవి ఒప్పంద పత్రాల పై సంతకాలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కార్తికేయ భాను మాట్లాడుతూ ఈ ఒప్పందము ద్వారా ఇంజనీరింగ్, ఏం.బి.ఏ,ఏం.సి.ఏ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, అకడమిక్ ప్రాజెక్ట్‌లు, ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ ఆఫర్‌లలో అవకాశాలను అందించడం, విద్యా మరియు వృత్తిపరమైన వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ప్రస్తుత అధునాతన టెక్నాలజీ పై విద్యార్థులకు దినదినాభివృద్ధినే తెలియజేయడం,అప్లికేషన్ డెవలప్‌మెంట్‌పై హ్యాండ్-ఆన్ సెషన్‌ను నిర్వహిస్తామని డాక్టర్ కార్తికేయ భాను పేర్కొన్నారు. కోడింగ్ ఎడ్జ్: సమస్య పరిష్కారంలో జావా మరియు డిఎస్ఏ పాత్ర పై విద్యార్థులకు అవగహన కల్పించారు. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, పోటీ ప్రోగ్రామింగ్, పరిశ్రమ-స్థాయి అప్లికేషన్‌లలో విస్తృతంగా ఉపయోగించే బహుముఖ ప్రోగ్రామింగ్ భాషగా జావా ఎలా పనిచేస్తుందో నొక్కిచెప్పారు. సమస్య-పరిష్కారానికి వెన్నెముకగా డిఎస్ఏ పాత్రను,సంక్లిష్ట సాంకేతిక సవాళ్లకు పరిష్కారాలను విద్యార్థులకు తెలియజేశారు. వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి జావాను డేటా స్ట్రక్చర్ తో అనుసంధానించే పద్ధతులను విద్యార్థులకు తెలియజేశారు. కోడింగ్ ఇంటర్వ్యూలలో రాణించడం, ప్రోగ్రామింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం మరియు పోటీ ప్లాట్‌ఫారమ్‌లలో ఈ నైపుణ్యాలను పెంచుకోవడం కోసం విద్యార్థులకు సూచనలు అందించారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ గీత దేవి, కళాశాల ఐ.ఐ.ఐ.సి సెల్ ఇంచార్జ్ డాక్టర్ జైస్వాల్, శ్రీకాంత్, ఈవెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ కలకలం.. ఏపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు

## ఒక్క గోదావరి జిల్లాలోనే 62 వేల కోళ్లు మృత్యువాత



ఉభయ గోదావరి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా జిల్లాలో కోళ్లు మృతిచెందడంపై పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులతో ఏపీ వ్యవసాయ, పశుసంవర్ధక శాఖామంత్రి అచ్చెన్నాయుడు ఇవాళ (బుధవారం) టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో వెటర్నరీ వైద్యులు అందుబాటులో ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. చనిపోయిన కోళ్లను పరిశీలించి శాంపిల్స్ ల్యాబ్?కు పంపాలని ఆదేశాలు జారీ చేశారు.

అప్రమత్తంగా ఉండాలి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. పరిస్థితిని బట్టి జోన్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని అన్నారు. పూర్తి స్థాయిలో సర్వైలెన్స్ ఉండాలని సూచించారు. పౌల్ట్రీల వద్ద బయో సెక్యూరిటీ మేజర్స్ అమలు చేయాలని అన్నారు. సంబంధిత పౌల్ట్రీల వద్ద రవాణా వాహనాలు సంచరించకుండా ఆదేశాలు జారీ చేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు సంబంధిత ప్రాంతాల నుంచి కోళ్ల రవాణా నిషేధించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

# కొమరాజులంక గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు



రావులపాలెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

రావులపాలెం మండలం కామరాజులంక గ్రామంలో జరిగిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న పట్టభద్రులను కలసి తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, కాస సాగర్, గుర్రాల నాగభూషణం, మెండు నాగేశ్వరరావు, గుర్రాల రాజు, బిళ్ళ శ్రీను,బద్ద యేసు, కర్రీ వీరెడ్డి, అప్పన్న రమణయ్య మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐ ఐ ఎఫ్ ఎల్ ఫైనాన్స్ సంస్థ నందు ఉద్యోగ అవకాశాలు

పిఠాపురం :( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ నందు కస్టమర్ రిలేషన్షిప్ ఆఫీసర్, బ్రాంచ్ క్రెడిట్ మేనేజర్, బ్రాంచ్ మేనేజర్ గా పనిచేయుటకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఐఏఎఫ్ఎల్ రాజమండ్రి డివిజనల్ అధికారి బూర్ల రామకృష్ణరాజు మరియు తుని ఏరియా మేనేజర్ రౌతు ప్రసన్నకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, పూర్తి చేసిన 19 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని, ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో (రెజ్యూమ్, ఆధార్, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్) ఇతర సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో... ఈనెల15వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు పిఠాపురం స్థానిక జగ్గయ్యచెరువు సాయిబాబా గుడి ఎదురుగా గల వెంచర్ నందు గల బ్రాంచ్ ఆఫీస్ లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు "9182318880," 90148 58484" నంబర్లలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటలలోపు సంప్రదించాలని సూచించారు.

# ఆర్థిక అక్షరాస్యత పై కళాజాత



ఎటపాక( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ప్రజల్లో బ్యాంకు వినియోగ దారుల్లో ఆర్థిక అక్షరాస్యత పై కళాజాత బుద వారం ఎటపాక మండలం గన్నవరం లో కళాకారులు వివిధ కళారూపాలు పాటలు మ్యాజిక్ షో ద్వారా వివరించారు. నాబార్డ్ వారి ఆర్థిక సహాయంతో భారతీయ స్టేట్ బ్యాంక్ తుని రీజనల్ మేనేజర్ ఆదేశానుసారం తోటపల్లి ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ పర్యవేక్షణలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన పై రాజమహేంద్రవరం విభూతి బ్రదర్స్ కళాజాత బృందం వారిచే మెజీషియన్ మ్యాజిక్ షో వీధి నాటిక జానపద గీతాలు హాస్యవల్ల రీ తో ప్రజలను ఆకట్టు కునే లా వివరించారు. ఇందులోబ్యాంకు స్కీమ్స్ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం 436 ప్రధానమంత్రి జీవన్ జ్యోతి 20 ఎస్ బి ఐ జనరల్ ఇన్సూరెన్స్ వెయ్యి రూపాయలు , ఎన్పీఎస్ వాత్సల్య పీఎం విశ్వకర్మ లోను ముద్ర రుణాలు, కె.సి.సి. రుణాలువాటి లాభాలు వివరించారు . సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ తెలియని వారికి మన బ్యాంకు డీటెయిల్స్ చెప్పకూడదని సైబర్ మోసానికి గురి అయినట్లయితే 1930 నెంబర్ కి కాల్ చేసి తెలియపరచాలి అని కళాజాత ద్వారా తెలియపరిచారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ, వీ వో ఏ లు బేబి, గ్రామ పెద్దలు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# రీ-సర్వే ప్రక్రియ పరిశీలన

## -క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ఆర్డీఓ శ్రీరమణి



పెద్దాపురం,( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామంలో రీ-సర్వే ప్రక్రియను బుధవారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి గ్రామంలోని రెవెన్యూ రీ-సర్వే పనులను పరిశీలించారు. దీనిలో భాగంగా రీ-సర్వే బృందాలతో సమావేశమై పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు క్షేత్ర స్థాయిలో భూ రీ-సర్వే ప్రక్రియను నేరుగా పరిశీలించడం జరిగింది. రీ-సర్వే సమయంలో అధికారులకు అవసరమైన మార్గదర్శకాలను అందించి, పనులను పారదర్శంగా సమర్ధవంతంగా పూర్తి చేయాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. దీనిలో భాగంగా రైతులుతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. రీ-సర్వే ప్రక్రియ ద్వారా భూ సంబంధిత రికార్డులను సరిదిద్దడం, భూ యాజమాన్య వివరాలను స్పష్టత చేయడం లక్ష్యంగా ప్రభుత్వం చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట రీ-సర్వే డిటి దుర్గాభవాని, వీఆర్వోలు కిరణ్, ప్రసాద్, వెంకటలక్ష్మి, పలువురు వీఆర్వోలు, రైతులు, పాల్గొన్నారు.

# వెయ్యి మొక్కలు నాటేందుకు శ్రీకారం..



కడియం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

కడియం మండలం కడియపులంక, మురమండ గ్రామాల్లో గల శ్రీ సాయినాథ హేమశ్రీ నర్సరీ యజమాని పాలూరి నాని, వాణి దంపతుల ఆధ్వర్యంలో తెలంగాణ హరిత సాధకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమానికి మొక్కను నాటి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో (ముఖ్యంగా కరోనా సమయం ) లో కడియం నర్సరీలలో మొక్కలను కొనుగోలు చేసి ఈ ప్రాంత రైతులకు ఆర్థికంగా తోడ్పాటు అందించారని, అందుకు కృతజ్ఞతగా నర్సరీ రైతులు కెసిఆర్ ముందస్తు జన్మదిన వేడుకలను మొక్కలను నాటి ప్రారంభించడం చాలా అభినందనీయమని జోగినపల్లి సంతోష్ కుమార్ అన్నారు. ముందుగా విదేశాల నుండి దిగుమతి చేసుకున్న వివిధ రకాల ఖరీదైన మొక్కలను నర్సరీలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జోగినపల్లి మాట్లాడుతూ ఈ ఏడాది వెయ్యి మొక్కలు బయట ప్రదేశాల్లో నాటడం ద్వారా ప్రారంభించే కార్యక్రమం వచ్చే ఏడాది లక్ష మొక్కలతో నిర్వహిస్తామని ప్రకటించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ ప్రాంత నర్సరీ రైతులకు కెసిఆర్ పై ఉన్న అభిమానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవి, పాలూరి బుల్లబ్బాయి, నాగిరెడ్డి ఆదినారాయణ, గట్టి వెంకటేష్, గాధ గోవిందరాజు, తిరణాతి బాలాజీ, గొల్లపల్లి శ్రీనివాసు, బొరుసు మాధవ్, చిలుకూరి నాని, పాఠం శెట్టి సతీష్ పలువురు నర్సరీ రైతులు పాల్గొన్నారు.

# సచివాలయంలో బయోమెట్రిక్ హాజరు పరిశీలన



పెద్దాపురం, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

పెద్దాపురం మండలం ఆనూరు గ్రామ సచివాలయంలో బుధవారం ఎంపిడిఓ డి. శ్రీలలిత, సచివాలయంను పరిశీలించి గ్రామ సచివాలయ సిబ్బందితో సర్వేల ప్రగతి, బయోమెట్రిక్ హాజరు సమీక్ష చేసి అనంతరం అంగన్వాడీ కిచెన్ గార్డ్న పరిశీలించడం జరిగింది. అలాగే అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయ భవనం మరియు పంచాయతీ భవనంలో పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నరసింహమూర్తి, సచివాలయ సిబ్బంది, హార్టికల్చర్ అసిస్టెంట్ చంద్రరావు, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు ఆమె వెంట ఉన్నారు

# జె ఈఈ మెయిన్స్,లో సాలూరు విద్యార్థి, రౌతు షణ్ముకేశ్వరావు. ప్రతిభ

సాలూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)








జే ఈఈ మెయిన్స్,లో సాలూరు విద్యార్థి.సాలూరు పట్టణంలో డబ్బివీధి,కి చెందిన విద్యార్థి రౌతు షణ్ము కేశ్వరరావు. ప్రతిభ చాటారు.జే ఈఈ మెయిన్స్, లో జనవరి -2025 వ,సంవత్సరం (మొదటివిడత)లో జరిగిన జెఈఈ మెయిన్స్,లో సాలూరు పట్టణంలో డబ్బివీధి,కి చెందిన రౌతు షణ్ముకేశ్వరరావు. 99.68 శాంతంతో ఆల్ ఇండియాలో ప్రతిభ కనబరిచారు.దీంతో విశాఖపట్నం కె.ఎమ్మార్.జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. జే ఈఈ మెయిన్స్,లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి రౌతు షణ్ముఖరావు.ను కాలేజీ డీన్స్ రాంప్రసాద్,అజయ్ కుమార్. డిజిఏం వెంకటరమణ.అధ్యాపకలు అభినందనలు తెలియజేశారు. సాలూరు పట్టణం డబ్బివీధి,లో ఉన్న తల్లిదండ్రులకు,కుటుంబ సభ్యులకు సంస్థ తరుపున ఏజిఎం. శ్రీనివాసరావు.మరియుఏంఈఓ,లు అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. దీంతో తల్లి దండ్రులకు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తంచేశారు.తండ్రి వృత్తి రీత్యా లారీడ్రైవర్ అయినప్పటికీ రోజంతా శ్రమిస్తూ యున్న తనబిడ్డను చదివించాలన్న తపన కోరిక నెరవేరిందని, తల్లి దండ్రులైన రౌతు కుమార్ రాజా. వరలక్ష్మి.కుటుంబ సభ్యులైన రౌతు సత్యనారాయణ. ఆనందం వ్యక్తం చేశారు. జే ఈఈ మెయిన్స్ ప్రతిభ కనబరిచిన విద్యార్థి రౌతు షణ్ము ఖేశ్వరావు.ను సాలూరు పట్టణ వాసులు పలువురు అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే సత్యానందరావును కలిసిన స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకులు

## ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కోసం కృషి చేయాలని కోరిన ఎమ్మెల్యే

కొత్త పేట, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా నాయకులు వాడపాలెం కార్యాలయం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం సత్యానందరావు యూనియన్ నాయకులను ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్



గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీ యూ జిల్లా అధ్యక్షులు పోతంశెట్టి దొరబాబు,జనరల్ సెక్రటరీ ఎస్ ఎస్ పల్లంరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు ఆపాలను కోరుతూ కార్మికుల ఆందోళన



కాకినాడ, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

మధ్యాహ్నం భోజనం పథక కార్మికులు స్కూలు ఆయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కన్వీనర్ నర్ల ఈశ్వరి, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన పథక కార్మికులకు ధరలకు అనుగుణంగా విద్యార్థి మెనూ ఛార్జిను 20 రూపాయలకు పెంచాలని, స్కూల్లో పనిచేసే శానిటేషన్ కార్మికులు వేతనాలు పెంచాలని రాజకీయ వేదిక నరకండి అక్రమంగా తరలించిన వారు విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిరుద్యోగులపై స్థానిక నాయకుల పెత్తనం పెరిగి రాజకీయ వేదింపులకు పాల్పడుతున్నారని, తమ కార్యకర్తలను నియమించుకునేందుకు పనిచేస్తున్న కార్మికులను తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల వండిన బిల్లులు విడుదల చేయక అప్పుల భారం పెరిగిపోతుందని, ఇచ్చే 3 వేలు, 6 వేలు వేతనాలు కూడా నెలల తరబడి చెల్లించకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవలని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎప్పటికైనా మధ్యాహ్న భోజనం పథ కార్మికులను స్కూల్ ఆయాలా సమస్యలను పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో స్కూల్ ఆయాలు కొప్పుశెట్టి కుమారి, సునీత, మేడిశెట్టి దేవి, పి పద్మ, వాసంశెట్టి సత్యవతి, మిడ్ డే మీల్ కు సంబంధించి, పి.సుబ్బలక్ష్మి, ఏ అనంతలక్ష్మి, అరుణ, పి.లలిత, ఎస్. సత్యవతి, డి సుబ్బలక్ష్మి, ఎల్.సీత తదితరులు.పాల్గొన్నారు.

# అచ్చమ్మ తల్లి ఆశీర్వాదం పొందడం సంతోషంగా ఉంది -సింగర్ మంగ్లీ సోదరి

దెందులూరు. ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



ప్రసిద్ధిగాంచిన గాలాయికుడు శ్రీ అచ్చం పేరంటాల తల్లి అమ్మవారి ఆశీస్సులు పొందడం తన పూర్వజన్మ సుకృతంగా ప్రముఖ సింగర్ మంగ్లీ సోదరి సినీ సింగర్ఇంద్రావతి చౌహన్ అన్నారు బుధవారం గాలైగుడు అచ్చంపేట 68వ ఆలయ ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ ఆలయ కమిటీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరంప్రత్యేక పూజలు చేశారు.

# అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం మహోన్నతమైనది

## ఎన్నారై ఆకుల నరసింహారావు ఉమా లక్ష్మీ ట్రస్ట్ అధినేత శ్రీధర్

దెందులూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం మహోన్నతమైనదని పట్టుదల క్రమశిక్షణ నిరంతర సాధన తో ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని ఎన్ఆర్ఐ శ్రీధర్ అన్నారు బుధవారం దెందులూరు గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతిలో ఫస్ట్ సెకండ్ ఇంగ్లీషులో 100కు 98 మార్కులు వచ్చిన విద్యార్థులకు నగదు బహుమతిని ట్రస్ట్ తరఫున ఆయన అందజేశారు.రామిశెట్టి నాగమణిక్యం ఫస్ట్ ప్రైజ్ 2000 మరిది పార్థు సెకండ్ ప్రైజ్ 1500 షేక్ తనీషా ఇంగ్లీషులో 100కు 98 మార్కులు 1500 రూపాయలు ఆకుల నరసింహారావు ఉమాలక్ష్మి ట్రస్ట్ అధినేత ఎన్ఆర్ఐ శ్రీధర్ చెక్కులను అందజేశారు. హెచ్ఎం మల్లికార్జునరావుఉ పాధ్యాయులు ఎన్ వెంకటాద్రి నారాయణరావు పల్లారెడ్డి ఆశీర్వాదం గుల్లపూడి వెంకటేశ్వరరావు సుధీర్ గణేష్ ప్రభుపాల్ కళ్యాణి లావణ్య బాలాజీ విద్యార్థులు ఉన్నారు. స్టేజి నిర్మాణానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం పాఠశాలలో స్టేజి నిర్మాణానికి ఆకుల నరసింహారావు మహాలక్ష్మి ట్రస్ట్ పేరిట అవసరమయ్యే నగదును దాదాపు లక్ష రూపాయలు అందిస్తానని అధినేత శ్రీధర్ అన్నారు. నిర్మాణ పనులు గురువారం నుంచి ప్రారంభించాలని ఉ పాధ్యాయులకు సూచించారు. ప్రతిభగల విద్యార్థులకు నగదు ప్రోత్సాహంతో పాటు పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ట్రస్ట్ పేరిట లక్ష రూపాయలు ఇచ్చినందుకు పాఠశాల ఉపాధ్యాయులు దాతను అభినందించారు.

# కమిటీల నియామకంతో పార్టీ బలోపేతం

## బిజెపి జిల్లా ప్రెసిడెంట్ అయినంపూడి శ్రీదేవి

తాడేపల్లిగూడెం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



కమిటీలు నియామకంతో పార్టీ మరింత బలోపేతం కావాలని, పదవులు పొందిన వారు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని భారతీయ జనతా పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ప్రెసిడెంట్ అయినంపూడి శ్రీదేవి పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని కిరాణా వర్తక సంఘం భవనంలో నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి జిల్లా ప్రెసిడెంట్ అయినంపూడి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఎన్నో ఏళ్లుగా బిజెపి కార్యకర్తలు పార్టీ కోసం నిస్వార్థంగా పని చేస్తున్నారని ప్రశంసించారు. దేశభక్తి, సిద్ధాంతాలతో కూడిన పార్టీలో పని చేయడం అంటే నిబద్ధత,అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసే వారిని పార్టీఏ గుర్తించి సముచిత స్థానంతో గౌరవిస్తుంది అన్నారు. అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి నేతృత్వంలోని డబల్ ఇంజన్ సర్కార్ ఉండడంతో పార్టీ కార్యకర్తలపై మరింత బాధ్యత ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేకూర్చడానికి ఇది ఒక మంచి అవకాశమని ఆమె సూచించారు. పార్టీ కోసం పని చేస్తూ ప్రజల్లోకి వెళ్లాలన్నారు. పార్టీ పదవులు పొందిన వారు ఏదో అలంకారప్రాయంగా కాకుండా, పార్టీకి తమ విలువైన సమయాన్ని కేటాయించి కష్టపడి పని చేస్తే ఇటు పార్టీ అభివృద్ధి చెందడంతో పాటు, అటు తగిన గుర్తింపు కూడా పొందవచ్చును అన్నారు. పార్టీ పదవులతో పాటు స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో అవకాశం లభిస్తుంది అన్నారు. బిజెపి, తెలుగుదేశం, జనసేన ఈ మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి ముందుకు సాగుతుండడంతో పరస్పరం ఒకరికొకరు సహకరించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి జిల్లా ప్రెసిడెంట్ అయినంపూడి శ్రీదేవి పార్టీ శ్రేణులకు సూచించారు. అంతకుముందు ఆమె అప్పారావుపేట గ్రామంలో పార్టీ సీనియర్ నాయకుడు కొండపల్లి నగేష్ ఇంటి వద్ద జరిగిన తాడేపల్లిగూడెం రూరల్ మండలం భారతీయ జనతా పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అదే గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరాన్ని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టౌన్,రూరల్, పెంటపాడు మండల ప్రెసిడెంట్లు ఎన్నిక తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్, పెంటపాడు మండలాల పార్టీ ప్రెసిడెంట్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈ సమావేశంలో ప్రకటించారు. తాడేపల్లిగూడెం టౌన్ బీజేపీ ప్రెసిడెంట్ గా దువ్వ శ్రీనివాస్, రూరల్ మండలం పార్టీ ప్రెసిడెంట్ గా సమయమంతుల కాశి, పెంటపాడు మండలం పార్టీ ప్రెసిడెంట్ గా దత్తు ప్రసాద్ లు ఎన్నికయ్యారు. కమిటీలలో మిగిలిన పదవులను కూడా భర్తీ చేస్తూ కొత్త కమిటీల పేర్లతో కూడిన జాబితాలను పార్టీ జిల్లా ప్రెసిడెంట్ అయినంపూడి శ్రీదేవికి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ ఈ సమావేశంలో అందజేశారు. పార్టీ ఆమోదంతో అతి త్వరలోనే నియోజకవర్గంలోని టౌను, రూరల్, పెంటపాడు మండలాల పార్టీ పూర్తిస్థాయి కమిటీలను అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ విస్తృత సమావేశంలో పార్టీ నాయకులు గట్టిం మాణిక్యాలరావు, ముప్పిడి సురేష్ రెడ్డి, కోట రాంబాబు, నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. రూరల్ మండలం పార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా కంచుమర్తి నాగేశ్వరరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా అప్పారావుపేటలో జిల్లా పార్టీ కొత్త, పాత ప్రెసిడెంట్లు శ్రీదేవి, నార్ని తాతాజీ లను పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి నగేష్, మాజీ మండల ప్రెసిడెంట్ పత్స రామకృష్ణ, తదితరులు సన్మానించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు, నియోజకవర్గ కో కన్వీనర్ రామగాని సత్యనారాయణ, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశం అనంతరం గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ఎమ్మెల్సీగా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరాన్ని గెలిపించాలని కోరుతూ బిజెపి జిల్లా ప్రెసిడెంట్ అయినంపూడి శ్రీదేవి పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# వైరస్ కూత.. !


## వేల్పూరులో కోళ్ల ఫారం చుట్టూ బ్లీచింగ్

## బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్‌తో సంక్షోభంలో పౌల్ట్రీ పరిశ్రమ

## గుడ్డు ధర ఢమాల్..

## పది రూపాయలకే ఫారం కోడి

## మిగిలిన కోళ్లను కాపాడుకునేందుకు లక్షల్లో ఖర్చు



## బర్డ్ ఫ్లూపై వదంతులు నమ్మొద్దు : కలెక్టర్ నాగరాణి



ఉభయ గోదావరి జిల్లా( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

ఉభయ గోదావరి జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్‌తో పౌల్ట్రీ పరిశ్రమ సంక్షోభంలో పడింది. కోడి గుడ్డు రూ.5.50 నుంచి రూ.3.50కు పడిపోయింది. ఫారం కోడి పది రూపాయలకే లభిస్తోంది. అసలే అంతంతమాత్రంగా వున్న ఫౌల్ట్రీ వీటి ప్రభావాలతో మరింత కుదేలైంది. పోనీలే కొన్ని రోజులు చూద్దామనుకునే పరిస్థితి రైతులకు కనిపించడం లేదు. ఓ వైపు బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్ తమ పౌల్ట్రీలోనూ వస్తుందేమో అని భయంతో వైద్యులు చెప్పిన వ్యాక్సిన్‌లు వాడుతున్నారు. మనుషులను పెట్టి ఫారం చుట్టూ పది కిలోమీటర్ల వరకూ మందులు పిచికారి చేయిస్తున్నారు. ఈ ఖర్చు తడిసి మోపెడవుతోంది. ఈ తరుణంలో కోడి గుడ్ల, కోళ్లు కాపాడుకోలేక కొన్నిచోట్ల ఒక్కోటి రూ.10కి తెగనమ్ముకుంటున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో కోటి 15 లక్షల ఫారం కోళ్లు ఉండగా వైరస్ వల్ల 40 లక్షల కోళ్లు మృత్యువాత పడ్డాయి. 75 లక్షల కోళ్లు మాత్రమే మిగిలాయి.

కోళ్లకు బర్డ్ ఫ్ల్యూ సోకిన తణుకు రూరల్ మండలం వేల్పూరు కృష్ణానందం పౌల్ట్రీ పారం నుంచి కిలో మీటరు పరిధిలోని పరిసరాలను అధికారుల పర్యవేక్షణలో శానిటేషన్ కార్యక్రమాలు ముమ్మరం చేశారు. వేల్పూరు పరిధిలోని రెడ్ జోన్‌లోని ఐదు పారాల్లో కోళ్లను రాత్రికి రాత్రి వేరే చోటకు తరలించి పారాలను ఖాళీ చే శారు. బర్డ్‌ఫ్లూ నిర్ధారణ జరిగిన ఫారం కోళ్లను గురువారం ఖననం చేయనున్నట్లు పశువైద్యాధికారి డాక్టర్ కెశంకర్ బావనారాయణ తెలిపారు.

బర్డ్ ఫ్లూపై వదంతులు నమ్మొద్దు : కలెక్టర్ నాగరాణి

పౌల్ట్రీ పరిశ్రమలో నెలకొ న్న బర్డ్‌ఫ్లూ కారణంగా వ్యాపిస్తున్న పుకార్లను నమ్మవద్దని కలెక్టర్ నాగరాణి ప్రజలను కోరారు. పౌల్ట్రీ పారాల్లో చనిపోయిన కోళ్లను శాస్త్రీయ పద్ధతిలోనే ఖననం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణకు 20 రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయమై ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని చెప్పారు. జిల్లాలోని చెరువులు, కొల్లేరు పరివాహక ప్రాంతాలో వలస పక్షులు వచ్చే ప్రాంతాల్లో ఈ వ్యాధి ప్రబలకుండా అప్ర మత్తం చేశామన్నారు. ఎలర్ట్ జోన్‌లోని ప్రాంతాలలో మినహా మిగిలిన ప్రాంతాల్లోని ప్రజలు ఉడకబెట్టిన గుడ్లు, మాంసాన్ని నిరభ్యంతరంగా వినియోగించవచ్చని కలెక్టర్ నాగరాణి తెలిపారు. అన్ని జాగత్రలతో పిబ్రవరి 13 నాటికి వ్యాది సోకిన కోళ్లను తొలగించి ఖననం చేయడం జరుగుతుందని చెప్పారు. బర్డ్‌ఫ్లూ ప్రభావిత ప్రాంతాల్లో కోళ్ల ఫారాలు, కోడి మాంసం, కోడిగుడ్లు అమ్మకాలు, వినియోగంపై మూడు నెలలపాటు నిషేధం విధించినట్లు తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతిబ్ కౌసర్ భానో ఆరుగొలనులో జరిగిన సమావేశంలో వెల్లడించారు.

# పిఎం సూర్య ఘర్ యోజన పై అవగాహన సదస్సు

తాడేపల్లిగూడెం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**




ప్రతి ఇంటికి ప్రధానమంత్రి సూర్యధర్ యోజన పథకం లో సోలార్ విద్యుత్ ను అందించేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి ఖతీబ్ కౌసర్ భానో సూచించారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రజలు కూడా ముందుకు రావాలని ఆమె కోరారు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం రూరల్ మండలం ఆరుగొలను గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పీఎం సూర్య ఘర్ యోజన పై బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆర్డీవో కతీబ్ కౌసర్ భానో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రతి ఇల్లు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కిందకు రావాలని తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో విజ్ఞప్తి చేశారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ స్కీము ద్వారా కరెంటు బిల్లు ఆదా అవడమే కాకుండా పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందన్నారు. ముందుగా గ్రామస్తులకు దీనిపై సిబ్బంది అవగాహన కలిగించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. దీని ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. కేంద్రం సబ్సిడీ ఇవ్వడంతో పాటు బ్యాంకు రుణ సదుపాయం కూడా ఉందని తెలియజేశారు. ఈ సదస్సులో ఎలక్ట్రికల్ రూరల్ ఏడి ఈ బి.రామకృష్ణ, ఏ ఈ అల్లు రామకృష్ణ, తహసిల్దార్ ఎం. సునీల్ కుమార్ ఎంపీడీవో మల్లాది విశ్వనాథ్, సర్పంచులు పీతల బుచ్చిబాబు, కే.హనుమంతు, పంచాయతీ కార్యదర్శి టి. రవిచంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రతి గ్రామపంచాయతీ రూ. 300 దినసరి వేతన లక్ష్యాన్ని చేరుకోవాల్సిందే..

## - ఉపాధి హామీ పథకం ప్రతి అంశంలోనూ పురోగతి కనిపించాలి

## - సిబ్బంది పనితీరులో బాధ్యతా రాహిత్యం కనిపిస్తే చర్యలు తప్పవు

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్‌టీఆర్ జిల్లా( పబ్లిక్ **రూల్ ప్రతినిధి)**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు దినసరి సగటు వేతనం రూ. 300 హక్కుగా పొందేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సరైన ప్రణాళికతో పనులు చేపట్టేలా వ్యవహరించాలని, ప్రతి గ్రామ పంచాయతీలోనూ పురోగతి కనిపించాలని, సిబ్బంది పనితీరులో బాధ్యతా రాహిత్యం కనిపిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు.

బుధవారం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలం వారీగా, గ్రామపంచాయతీ వారీగా చేపడుతున్న పనులు, హాజరవుతున్న కూలీలు, సగటు వేతనం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ ఏడాది జనవరితో పోల్చితే ఫిబ్రవరి నాటికి కొన్ని మండలాలు, గ్రామపంచాయతీల్లో సగటు వేతనంలో పెరుగుదల కనిపించిందని, పథకం అమల్లో మిగిలిన మండలాలు, గ్రామపంచాయతీలు కూడా లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు క్రియాశీలంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

ఎంఎస్ఎంఈ సర్వేను వేగవంతం చేయాలి:

రాష్ట్ర పారిశ్రామిక శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) సర్వేలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. పోటీతత్వ, ఆరోగ్యకర పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం, పారిశ్రామిక యూనిట్ల అవసరాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో సాంకేతిక వినియోగం, నిర్వహణ నైపుణ్యాల్లో లోపాలను గుర్తించి, సరిదిద్దేందుకు కూడా సర్వే ఫలితాలు దోహదం చేస్తాయన్నారు. ఇప్పటివరకు 28,816 యూనిట్ల సర్వే పూర్తయిందని, మిగిలినవాటి సర్వేను కూడా త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సర్వేను వేగవంతం చేసేందుకు ఎప్పటికప్పుడు గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి మార్గనిర్దేశనం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదేవిధంగా పీఎం విశ్వకర్మ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన వారం రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. నరేగా-పల్లెపండగ కింద పశువుల షెడ్లకు సంబంధించి 746 పనులు మంజూరు కాగా 451 పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సీసీ రోడ్లకు సంబంధించి 612 పనులు మంజూరు కాగా 49.51 శాతం మేర పనులు పూర్తయ్యాయని, మిగిలిన రోడ్లను కూడా నెలాఖరులకు పూర్తిచేసేందుకు చొరవ చూపాలని ఆదేశించారు. రైతులకు సంజీవని వంటి పంట పొలాల్లో నీటి కుంటల (ఫార్మ్ పాండ్స్)పై అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. వర్చువల్‌గా మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ పై అమలాపురం పట్టణ సీఐ స్ట్రాంగ్ వార్నింగ్...

అమలాపురం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



కోళ్ల ద్వారా సోకుతున్న భయంకర వ్యాధి పై జాగ్రత్తలు పాటించకపోతే చర్యలు తప్పవంటూ చికెన్ వ్యాపారస్తులకు అమలాపురం పట్టణ సీఐ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. స్థానిక మార్కెట్ లోని చికెన్ షాపులను బుధవారం రాత్రి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, చనిపోయిన కోళ్లను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే సత్యానందరావును కలిసిన స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకులను

## పేరాబత్తుల గెలుపు కోసం కృషి చేయాలని ఎస్ టీ యూ నాయకులను కోరిన ఎమ్మెల్యే

కొత్తపేట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

ఎమ్మెల్యే బండారు సత్యానందరావును స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా నాయకులు వాడపాలెం కార్యాలయం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం సత్యానందరావు యూనియన్ నాయకులను ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీ యూ జిల్లా అధ్యక్షులు పోతంశెట్టి దొరబాబు,జనరల్ సెక్రటరీ ఎస్ ఎస్ పల్లంరాజు మరియు ఎస్ టి యు నాయకులు పాల్గొన్నారు.



# రీ సర్వేను పరిశీలించిన జే.సీ

## రైతులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేసిన జేసీ సూరజ్ ధనుంజయ్ గనోరే

పల్నాడు జిల్లా,ముప్పాళ్ల ( పబ్లిక్ **రూల్ ప్రతినిధి)**



పల్నాడు జిల్లా,ముప్పాళ్ల ముప్పాళ్ల మండల పరిధిలోని నార్నెపాడు గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను బుధవారం పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా ఆయన తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, అధికారులతో మాట్లాడి నేరుగా రీ సర్వే గ్రామానికి వెళ్లారు. సర్వే జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీకు ముందస్తు సమాచారం ఇస్తున్నారా, లేదా? అని రైతులను అడిగి తెలుసుకున్నారు.

ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా అని ఆరా తీశారు. ఇబ్బందులు ఏమీ లేవని, ముందస్తుగా సమాచారం ఇస్తున్నారని,అందరి సమక్షంలోనే రీ సర్వే పక్కాగా నిర్వహిస్తున్నారని రైతులు సమాధాన మివ్వడంతో ఆయన సంతృ వ్యక్తం చేశారు.

తహసిల్దార్ భవాని శంకర్, మండల సర్వేయర్ సుధాకర్ లు .. సర్వే నిర్వహిస్తున్న తీరును జేసీకి వివరించారు. గ్రామస్థాయిలో రైతులందరికీ పేర్లు, ఫోన్ నంబర్లతో వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేశామన్నారు. తద్వారా ఏఏ ప్రాంతాలలో సర్వే జరుగుతుందో ఆయా రైతులకు గ్రూపులోను, వ్యక్తిగతంగాను, లికిత పూర్వక సమాచారం, వాయిస్ సందేశం పంపిస్తున్నామన్నారు. గ్రామంలోనూ చాటింపు, మైకు ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని ఆయనకు వివరించారు. వారితోపాటు డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీప్రసాద్,, వీఆర్వోలు, సర్వే సిబ్బంది,స్థానిక రైతులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు

రావులపాలెం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



రావులపాలెం మండలం కామరాజులంక గ్రామంలో జరిగిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.గ్రామంలో ఉన్న పట్టభద్రులను కలసి తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, కాస సాగర్, గుర్రాల నాగభూషణం, మెండు నాగేశ్వరరావు, గుర్రాల రాజు, బిళ్ళ శ్రీను,బద్ద యేసు, కర్రీ వీరెడ్డి, అప్పన్న రమణయ్య మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ వి వాసా చిన్న నవయ్యకి గౌరవ డాక్టరేట్ ..

సత్తనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



రూరల్ బాప్టిస్ట్ పోల సమాజంలోని నలుగురు బాప్టిస్ట్ సంఘ కాపర్లుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం. 3-2-2025 న నెల్లూరు జిల్లా కందుకూరు లోని ఏబిఎం కాంపౌండ్ లో రామాయపట్నం బాప్టిస్ట్ తీయాలజికల్ సెమినరీ 150 వ వార్షికోత్సవం , సెమినరీ మాజీ అధ్యక్షులు రెవ డా. పులుకూరి మైఖేల్ సుకుమార్ 75 వ జన్మదినోత్సవం సందర్భంగా 50 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏబిఎఫ్ఎంఎస్ ( అమెరికన్ బాప్టిస్ట్ ఫారిన్ మిషన్ సొసైటీ) వారు ఫిబ్రవరి 3 న కందుకూర్ ఏబీఎం కాంపౌండ్ లో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ కౌన్సిల్ మరియు అమెరికన్ బాప్టిస్ట్ ఫారిన్ మిషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 25 సం, లు గా బాప్టిస్ట్ సంఘాలలో తమ సేవలను అందించిన కాపర్లను గుర్తించి 137 అంది సంఘ కాపరలకు గౌరవ డాక్టరేట్ అందజేశారు వీరిలో నెమలిపురి, కోట నెమలిపురి , కొండమోడు(రాజుపాలెం మండలం) సంఘాలలో సేవ చేస్తున్న రెవ వాసా చిన్న నవయ్య కి, మరియు పోల సమాజంలోని, సంఘ కాపరులు రెవ ఆదూరి మాణిక్యరావు, (వరగాని)రెవ.బొక్క కిరణ్ (మునగోడు) రెవ సందిపోగు రవికుమార్ (ఎల్ గార్లపాడు) కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయబడింది, ఈ కార్యక్రమంలో ఏ బి ఎఫ్ ఎం స్ ట్రెజరీ పులుకూరి సుజయ్, టీబీసీసీ ప్రెసిడెంట్ రెవ పి భాగ్యనద్, జనరల్ సెక్రెటరీ రెవ డా టీ శిఖామని, ట్రెజరర్ రెవ ఎం ప్రసాద్, జార్జి , మరియు ఆయా ఫీల్డ్ లో నుంచి వచ్చిన ముఖ్యులు పాల్గొని ఉన్నారు.

# లెదర్ పార్క్ స్థల పరిశీలనకు

## జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన కొరియన్ కంపెనీ బృందం

వినుకొండ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



బుధవారం ఉదయం పల్నాడు జిల్లా, వినుకొండ మండలం వెంకుపాలెం వద్ద ప్రభుత్వ ఏర్పాటు చేయుచున్న లెదర్ పార్క్ స్థల పరిశీలనకై కే.రంజిత్,ఏపీ ఈ డి బి వారి, ఆధ్వర్యంలో కొరియన్ కంపెనీ బృందం జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబును మర్యాదపూర్వకంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలసి లెదర్ పార్కు స్థల పరిశీలన మరియు పరిశ్రమ ఏర్పాటు ,పలు అంశములపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం స్థల పరిశీలనకై కొరియన్ బృందం వినుకొండ మండలం వెంకుపాలెం లో పర్యటించారు.

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.